క్యాంపస్ డ్రైవ్‌లో.. ఇద్దరికి ఉద్యోగాలు

సిరిచందన, హర్ష

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 13: జేహెన్‌టీయూహెచ్ యూనివర్సిటీ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో ఇద్దరు విద్యార్థులకు ఉద్యోగాలు లభించినట్లు వర్సిటీ ప్లేస్మెంట్ ఆఫీసర్ సురేశ్ బాబు తెలిపారు. వర్సిటీ ఈఈఈ ఎంటెక్ విద్యార్థులు తిరుక్కోవ ల్లూరు హర్ష, జోరు సిరి చందనలకు.. ఎల్‌అండ్‌టీ, టీటా ఫుర్ ఫైర్మ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చాయని, వారికి పలువురు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సమస్యలు పరిష్కరిస్తా..

మియాపూర్ ఏప్రిల్ 13: కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని నాగార్జున ఎన్‌క్లేవ్ ఎస్సార్ ఫార్చ్యూన్ సిటీ కాలనీ వాసులతో పాటు నడిగడ్డ తండాకు చెందిన మైనార్టీ కాలనీ వాసులు కార్పొరేటర్‌ను ఆదివారం ఆయన నివాసంలో కలిసి సమస్యలపై వినతి సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీల్లో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం కాలనీ వాసులకు అందుబాటులో ఉంటానని, సమస్యలపై తక్షణ పరిష్కార చర్యలు చేపడుతానని శ్రీకాంత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, అష్రఫ్,ఎస్ఆర్ ఫార్చ్యూన్ సిటీ అపార్ట్మెంట్స్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వెనిగళ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,శివరామకృష్ణ, అశోక్ బాబు,శివ దేవ్,అనిల్ రెడ్డి,హరీష్, "నడిగడ్డ తండా వాసులు," షేక్ ఇలియాస్,షేక్ సలీం, కలీల్, జాఫర్, అబ్బాస్, ఇస్మాయిల్, ఫహీం, ఫర్దీన్, సాబేర్, సుఫీయన్, చాన్, మహమ్మద్ సలీం,ఆయన్ పాల్గొన్నారు.

చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటా..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 13: చిన్న తరహా పరిశ్రమల వ్యాపారవేత్తలకు అండగా ఉంటానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి ప్రశాంత్ నగర్‌లో రాజస్థాన్‌కు చెందిన చిన్న తరహా పారిశ్రామికవేత్తలు నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం అన్నిటికీ విపరీతంగా పన్నులు పెంచిందని, జీహెచ్ఎంసీ మూడు రెట్లు పన్నులు పెంచిందని, ఏమైనా అడిగితే లంచాలు డిమాండ్ చేస్తున్నారని, పన్నులతో వ్యాపారాలు నిర్వహించడం కష్టంగా మారిందని పారిశ్రామికవేత్తలు ..ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పలు ప్రాంతాలనుంచి ఇక్కడికి వచ్చి వ్యాపారాలు చేసుకుంటున్న వారికి అండగా ఉంటానని, ప్రభుత్వ తీరుపై పోరాడుతానని, వ్యాపారవేత్తలకు అండగా ఉంటానని అన్నారు. పన్నుల విషయంలో అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

చిన్న తరహా పారిశ్రామికవేత్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఆదివారం కూకట్‌పల్లి రామాలయంలో నిర్వహించిన పూర్ణాహుతి పూజలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసీరావు, కమిటీ సభ్యులు – కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 13

పాత్రికేయుడు నాగరాజుకు నివాళి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 13: కూకట్‌పల్లి నియోజకవర్గం సీనియర్ పాత్రికేయుడు నాగరాజు అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం నిజాంపేటలో అంత్యక్రియలు జరిగాయి. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. నాగరాజు మృతదేహాన్ని సందర్శించి.. నివాళులర్పించారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌తో పాటు కూకట్‌పల్లిలోని పలువురు కార్పొరేటర్లు, బీఆర్ఎస్, కాంగ్రెస్, జనసేన, పలు పార్టీల నేతలు, జర్నలిస్టు సంఘాల నాయకులు.. ఆయనకు నివాళులర్పించి... అంతిమ వీడ్కోలు పలికారు.

సీనియర్ జర్నలిస్టు నాగరాజుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, తదితరులు

బాచుపల్లిలో అంబేద్కర్ జయంతి ఉత్సవ ర్యాలీ..

దుండిగల్, ఏప్రిల్ 13: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలో డా. బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 13 నుంచి 25 వరకు చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం బాచుపల్లి బీజేపీ అధ్యక్షుడు ప్రసాద్ రాజు, దళిత మోర్చా అధ్వర్యంలో వివి ధ డివిజన్ల కార్యకర్తలు పాల్గొని బాచుపల్లి లోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో నాయకులు దాసి నాగరాజు, గజ్జెల్లి సంతోశ్‌కుమార్, సుమన్‌రావు, రచ్చ చక్రధర్, సాయి కృష్ణారెడ్డి , నారాయణ మూర్తి, అశోక్ నాయక్, శివప్రసాద్, దినేశ్, భూపాల్ రెడ్డి, ఉదయ్ కిరణ్, సురేశ్ గోపతి, ప్రహ్లాద్, గణేశ్ బైరం పవన్, కార్తీక్, ధన, గోపాల కృష్ణం రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

అల్లాపూర్,ఏప్రిల్ 13: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ సబియా బేగం ప్రజలకు సూచించారు. గాయత్రినగర్ సీనియర్ సిటిజన్స్, మోతీ నగర్ శ్రీ మంజు హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి.. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పేద ప్రజలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న శ్రీ మంజు హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సరిత, డాక్టర్ గీత, డాక్టర్ అశ్విన్, డాక్టర్ సురేశ్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్, చైర్మన్ శేషయ్య, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీనివాస్ రెడ్డి, రజాక్, శివకుమార్ గౌడ్, బాబీనా, సూరిబాబు, కృష్ణారా వు, టీవీఎస్ రాజు, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, కాశీనాథ్‌చారి, ఎస్ఎస్ శ్రీనివాస్, జితేందర్, విష్ణు, రమణ, పార్వతమ్మ, పుష్ప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి..

మియాపూర్, ఏప్రిల్ 13: కాలనీల్లో వీధి దీపాల నిర్వహణను సమర్థవంతంగా చేపడుతామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని మిత్రా హిల్స్‌లో నెలకొన్న వీధి దీపాల సమస్యలపై కాలనీ వాసులు, ఎలక్ట్రిక్ విభా గం సిబ్బందితో కలిసి కార్పొరేటర్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో కాలిపోయిన వాటి స్థానంలో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. సిబ్బంది ఎప్పటికప్పుడు వీధి దీపాలపై పర్యవేక్షణ చేపట్టాలని, కాలనీల్లో చీకట్లు మగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీ అభివృద్ధికి పూర్తి స్థాయి తోడ్పాటు అందిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ , కాళీ, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా పంజాబీ సాంస్కృతిక మహోత్సవం

మాదాపూర్, ఏప్రిల్ 13: స్వరం సందడి చేసింది.. నిత్యం నాయనానందం కలిగించింది.. హాస్యం నవ్వులతో హోరెత్తించింది. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ఆదివారం పంజాబీ సాంస్కృతిక మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంజాబీ సభ అధ్యక్షుడు రవీందర్ సింగ్ స్వర్ణ విచ్చేసి నిర్వాహకులతో కలసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రముఖ దలేరు మెహందీ, జస్టీర్ జెస్సి, హార్ట్ కౌర్, హాన్స్ రాజ్‌హన్స్, సుగంధ మిశ్రా, మీట్ బ్రదర్స్, సతీందర్ సర్తాజ్‌లకు కార్యక్రమంలో భాగంగా ఆతిథ్యం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా సమాజ సంక్షేమానికి కూడా కట్టుబడి ఉన్నామన్నారు. విపత్తుల సమయంలో సహాయపడటం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం వంటివి ఉన్నాయన్నారు. మహిళా విభాగం పులికరీ ద్వారా మహిళా సాధికారతకు తోడ్పడుతున్నామని తెలిపారు. చర్చలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఈవెంట్‌కు హైదరాబాద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, v కర్ణాటక రాష్ట్రాల పంజాబీలో హాజరయినట్లు పేర్కొన్నారు. ఈ సాంస్కృతిక మహోత్సవంలో ప్రముఖ పంజాబీ గాయకుడు గురుదాస్ మాన్ తన సంగీత ప్రదర్శనతో ప్రేక్షకులను పరవశింపజేశారు. ఈ కార్యక్రమంలో వంశీరాం బిల్డర్స్ ఎండి సుబ్బారెడ్డి, ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ చైర్మన్ సురేందర్ పాల్ సింగ్, నీరస్ చైర్మన్ అవినీష్ కుమార్, ఐఏఎస్ అధికారి అరవిందర్ సింగ్, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండి ప్రకాశ్ రెడ్డి, మాజీ డీజీపీ కేజీ జీప్ కవర్ మీనన్, సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ సునీల్ , తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం చెరువులో లభ్యమైన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..సాయంత్రం సమయంలో 100 కు వచ్చిన సమాచారం మేరకు దూలపల్లి లింగయ్య చెరువులో సుమారు 30 నుండి 35 ఏండ్ల వయస్సు గల వ్యక్తి మృతదేహం చెరువులో తేలింది. మృత దేహాన్ని బయటకు తీసి చూడగా మృతుడి కుడి చేతి పై శివ అని పచ్చ బొట్టుతో ఉందని గుర్తించారు. కాగా మృత దేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పేద బ్రాహ్మణులకు ఉచిత ఉపనయనం

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 13: పేద బ్రాహ్మణులకు ఉచితంగా ఉపనయన సంస్కారాలు నిర్వహించడం అభినందనీయమని బాలానగర్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో బాలాజీనగర్ సంఘం భవనంలో నిర్వహించిన ఉచిత సామూహిక ఉపనయన సంస్కారాల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గత 35 సంవత్సరాలుగా పేద బ్రాహ్మణుల కు సేవలందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో నగర బ్రాహ్మణ సమైక్య అధ్యక్షుడు ఠాకూర్, నిర్వాహకులు సుబ్బారావు, పండరీ పాల్గొన్నారు.

సత్యం శ్రీరంగం.. అసత్యాలు మానుకో

బీఆర్ఎస్ నేత సాయి శ్రీనివాస్

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 13: అక్రమ నిర్మాణాలు... అక్రమ వ్యవహారాలు ... నమ్మిన వారిని మోసం చేసి తడి గుడ్డతో గొంతుకోసి నమ్మకద్రోహం చేసే కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్యం శ్రీరంగం... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై అసత్యమైన ఆరోపణలు చేయడం మానుకుంటే మంచిదని కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్ అన్నారు. గతంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు కూకట్‌పల్లి ప్రజలందరికీ తెలుసని, పటేల్ కుంట పార్కులో నీవు నివసించిన టెంట్‌హౌస్ అక్రమ నిర్మాణం కాదా అని ... నీవు, నీ అనుచరులు సోమవారం వచ్చిందంటే చాలు ప్రజావాణిలో సామాన్యుల ఇళ్లపై ఫిర్యాదులు చేస్తూ డబ్బులు వసూలు చేయడం ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. రాజకీయంగా నిన్ను ప్రోత్సహించిన వారిని వెన్నుపోటు పొడిచి... పలు పార్టీలు మారి నేటికీ కనీసం వార్డు మెంబర్ కూడా కాలేకపోయావన్నారు. బాలానగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తే కనీసం 800 ఓట్లు కూడా రాలేదన్న విషయం మరిచిపోకూడదు అన్నారు. మైకుల ముందు కూర్చొని ... విజయం సాధించిన ఎమ్మెల్యే కృష్ణారావుపై ఆరోపణలు చేయడం మానుకుంటే మంచిదన్నారు. పైన పటారం లోన లోటారం అన్న సంగతి మర్చిపోకుంటే మంచిదని, పేరులో సత్యం బతకంతా అసత్యమని, నీవు కూడా నీతులు చెబితే ఎలా అని ప్రశ్నించారు. ఇకనైనా స్థాయిని మరిచి ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు

నిర్మాణ రంగానికి పెద్దపీట

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

కమిటీ సభ్యులకు జ్ఞాపికలు అందజేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

మాదాపూర్, ఏప్రిల్ 13: రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణరంగానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ హైదరాబాద్ వార్షిక వేడుక, రియల్ ఎస్టేట్ భవిష్యత్తుపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విచ్చేసి సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్ శేఖర్, బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ ఘోష్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిల్డర్స్, రియల్ ఎస్టేట్‌కు మన్మందు మంచి అవకాశాలు రాబోతున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ఆధారంగా హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్ దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్ శేఖర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధికి సైబరాబాద్ బిల్లర్స్ అసోసియేషన్ కృషి చేస్తున్నదని చెప్పారు. అనంతరం కమిటీ సభ్యులకు మంత్రి చేతుల మీదుగా మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 13 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) ఈ కింది విధంగా ఉన్నాయి.

టమాట కిలో రూ.13, వంకాయ 18, బెండకాయ 40, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 40, క్యాబేజి 10, ఫ్రెంచ్ బీన్స్ 65, క్యారెట్ 19, కాలీఫ్లవర్ 18, దొండ 22, చిక్కుడు 55, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 15, క్యాప్సికం 40, ఆలుగడ్డ 25, కీరా 20, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 18, కందగడ్డ 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 19, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ (1) 8 నుంచి 10, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

మున్నూరుకాపు సింహగర్జన సన్నాక సమావేశ సభకు..

మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్, జగద్గిరిగుట్ట నుంచి జలవిహార్‌కు మున్నూరుకాపు సింహగర్జన సన్నాక సమావేశ సభకు రాష్ట్ర మున్నూరుకాపు ఉపాధ్యక్షురాలు పర్వత సంధ్యారాణి పటేల్ ఆధ్వర్యంలో 200 మంది మహిళలు ఆదివారం బయలుదేరి వెళ్ళారు. వెళ్లినవారిలో మున్నూరు కాపు సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కమటం శ్రీలతపటేల్, శేరిలింగంపల్లి మున్నూరు కాపు మహిళా కో– కన్వీనర్ కొట్టే అరుణ పటేల్, వివేకానంద నగర్ మున్నూరు కాపు సంఘం ఇన్‌చార్జి పీలం మమతా పటేల్, కమటం పద్మ, సుజాత , పడాల మంజుల పటేల్, పిల్లి శ్వేతా పటేల్, సుంకరి నాగరాణి పటేల్, పడాల హారిక పటేల్, పర్వత నిఖిల మానస పటేల్, పడాల ప్రియాంక పటేల్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. – మియాపూర్, ఏప్రిల్ 13

సగర సంఘం కార్యాలయం ప్రారంభం

కొండాపూర్, ఏప్రిల్ 13 : రాయదుర్గం సగర (ఉప్పర) సంఘం నూతన కార్యాలయాన్ని ఆదివారం బీఆర్ఎస్ అధికార ప్రతినిధి , బీసీ యువగళం అధ్యక్షుడు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సగర సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్ అందజేస్తామన్నారు. భవిష్యత్తులో సంఘానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం సగర సంఘం ప్రతినిధులు వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సంఘం అధ్యక్షుడు బాలరాజ్ సగర, ఉపాధ్యక్షుడు డిండి పరంధాములు సగర, రాము సగర, నవీన్, శాంతం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్ : 2025–2026 ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నులు 5శాతం రాయితీతో ఈ నెల 30లోపు చెల్లింపునకు అవకాశం కల్పించిందని నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్లు భాస్కర్ రెడ్డి, నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ట్రస్మా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు

నూతన కార్యవర్గ సభ్యులతో ఆంజనేయులు

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 13: తస్మా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జగద్గిరిగుట్ట శ్రీ సాయి విద్యానికేతన్ విద్యాసంస్థ చైర్మన్ బిర్రు ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఈ మేరకు జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయనకు రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎం.రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ప్రతినిధులు రామేశ్వర్ రెడ్డి, చింతల మల్లేశ్, హనుమంత్‌రెడ్డి, రామ్ నరసయ్య, రామచందర్, తదితరులు పాల్గొన్నారు. ఎన్నిక తర్వాత ఆంజనేయులును కుత్బుల్లాపూర్ అసోసియేషన్ ప్రతినిధులు కోలా వెంకటేశ్, వినోద్ జాదవ్, దయాకర్, కోశాధికారి శ్రీశైలం, పాఠశాలల కరస్పాండెంట్లు సన్మానించి అభినందించారు. సమన్వయంతో పనిచేస్తూ సంఘం, విద్యా ప్రమాణాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

చెరువులో శవమై తేలాడు

దుండిగల్, ఏప్రిల్ 13: గుర్తుతెలియని వ్యక్తి చెరువులో శవమై తేలిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మున్సిపాలిటీ, డీపోచంపల్లిలోని చెరువు నీటిపై ఓ వ్యక్తి మృతదేహం తేలియాడుతున్నట్లు శనివారం పోలీసులకు సమాచారం అందింది. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడిని చెరువులో నుంచి బయటకు తీసి వివరాల కోసం ప్రయత్నించగా ఎటువంటి సమాచారం లభించలేదు. దీంతో గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి, శవాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కాగా మృతుడు వంటిపై తెలుపు రంగు బనియన్ ఉందని, 30–35 ఏండ్ల వయసు ఉంటుందని పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసినవారు దుండిగల్ ఫీఎస్‌లో గానీ, గాంధీ వైద్యశాల మార్చురీలో గానీ సంప్రదించాలన్నారు.

జలియన్‌వాలాబాగ్ అమరులకు నివాళి..

మియాపూర్, ఏప్రిల్ 13: మియాపూర్ డివిజన్, ముజఫర్ అహమ్మద్ నగర్‌లోని యంసీపీఐ (యూ)పార్టీ కార్యాలయం లో మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జలియన్ వాలాబాగ్ అమరవీరుల స్మారకానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలన.. బ్రిటిష్ పాలకుల పాలనను మైమరిపిస్తుందని, జనరల్ డయ్యర్ తరహాలో నియంతృత్వాన్ని ప్రదర్శిస్తుందని, భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణను ప్రజా ఉద్యమాలతోనే కాపాడుకోగలమని యంసీపీఐ(యూ) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అన్నారు. కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సీసీసీ) పిలుపులో భాగంగా భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు శివానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీడబ్ల్యూ మహిళా సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి అంగడి పుష్ప, మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు యండి సుల్తానా బేగం, కోడిపాక రాజు, ఎండి అమీనా బేగం పాల్గొన్నారు.

CAUTION NOTICE

The General Public is hereby cautioned that my client M/s Roopa Trading (I) Pvt. Ltd. is having substantial rights, title and interest over an extent of 3000 sq. yards forming part of Sy. No. 330 (part), 340 (part), 341 (part) situated at Bachupally Village, Qutubullapur Mandal, Medchal Malkajgiri District by virtue of Registered Documents executed by respective plot owners in the year 2007.

My client has come to know that unauthorized and illegal claimants are making efforts to create further documents without any right. My client therefore cautions public at large not to deal with any other persons in respect of subject land, inspite of this notice if any transaction is proceeded, the same shall be at their own risk. My client also calls upon any person having any interest to contact this office with relevant details within (7) days.

Sd/- **RAMAKRISHNA K,**
Advocate
Plot No. 73, GA-I, SBH Colony, Saidabad, Hyderabad.
Ph. No: 9642460505